RNI No: 2011 / 39606


# పబ్లిక్ టుడే

దిన పత్రిక

కడప / అన్నమయ్య

సంపుటి: 2 సంచిక: 211 శనివారం 27 సెప్టెంబర్ 2025

పబ్లిషర్: రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## ముత్యపు పందిరి వాహనంపై కాళీయమర్ధనుడిగా శ్రీ మలయప్ప

తిరుమల పబ్లిక్ టుడే : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు శుక్రవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవితో కలిసి కాళీయ మర్ధనుడి అలంకారంలో దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

ముత్యపుపందిరి వాహనం... శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు రాత్రి శ్రీ మలయప్పస్వామివారు ముత్యపుపందిరి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను తెలియజేస్తుంది. (మిగతా 2వ పేజీలో)

## కార్యకర్తల సంక్షేమం కోసమే జగనన్న ఆరాటం

### ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

పులివెందుల (పబ్లిక్ టుడే ): రాష్ట్రంలోనీ ప్రతి కార్యకర్త సంక్షేమం కోసమే మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరాటమని కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఎంపీ నివాసం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజా దర్బార్ కు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి పట్టణాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తల సమస్యల విన్న అనంతరం వారితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా అన్ని విధాల వారిని ఆదుకుంటా ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. ప్రతి కార్యకర్త సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామస్థాయి నుంచి



బలోపేతం చేసేందుకు ఐడీ కార్డులను ఇవ్వడం జరుగుతోందని ప్రజల తరుపున ఎంతవరకైనా పోరాడటానికి సిద్దంగా ఉన్నామన్నారు.

### వివాహ వేడుకలలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

పులివెందుల వీ. జె. ఫంక్షన్ నందు వైకాపా మైనార్టీ నేత ఇలాహి కుమారుడు (మిగతా 2వ పేజీలో)

## గాలేరు-నగరి ప్రాజెక్టు పూర్తి చేయండి

### రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి డిమాండ్

చింతకొమ్మదిన్నె : పబ్లిక్ టుడే, కడప జిల్లాలో పెండింగ్ లో ఉన్న గాలేరు నగరి ప్రాజెక్టుకు అంతర్భాగంగా ఉన్న గుర్రం గుంపు స్టాక్



పాయింట్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సీకే దిన్నె మండలంలో ఉన్న గుర్రం గుంపు స్టాక్ పాయింట్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవికతను అధ్యయనం చేసి నిజాలు నిగ్గుతేల్చి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు క్షేత్రస్థాయి పర్యటన చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టుల కన్న ముందు దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న గాలేరు నగరి ప్రాజెక్టును పూర్తి చేయాలి ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం (మిగతా 2వ పేజీలో)

## కడప నగరాన్ని అభివృద్ధి చేస్తాం

### ఇన్‌ఛార్జి మేయర్‌గా ముంతాజ్ బేగం ప్రమాణస్వీకారం

కడప "క్రైమ్" సెప్టెంబర్ 26 (పబ్లిక్ టుడే): కడప నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి బాటలను పరుస్తామని ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక (మిగతా 2వ పేజీలో)



# అసెంబ్లీ సమావేశాల్లో మైదుకూరు సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే పుట్టా

మైదుకూరు పబ్లిక్ టుడే ఏడవ రోజు ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో మైదుకూరు సమస్యలను ప్రస్తావించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడడం జరిగింది. విద్యారంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చ మైదుకూరు నియోజకవర్గం లో పాలిటెక్నిక్ కళాశాల ఉంది. కళాశాల ప్రారంభమైంది కానీ పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో 540 మంది విద్యార్థులకు



ప్రవేశముంది చదువుకునేందుకు అవకాశం ఉంది. కానీ అందులో 120 మంది విద్యార్థులు మాత్రమే విద్యనభ్యసిస్తున్నారు. పాలిటెక్నిక్ కళాశాలకు సొంత భవనం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణం అద్దె భవనంలో కళాశాల నిర్వహణ వల్ల విద్యార్థుల అసౌకర్యానికి గురవుతున్నారు. సొంతభవన నిర్మాణం చేపట్టాలని కోరారు. బ్రహ్మంగారిమఠం మండలంలో నవోదయ స్కూల్ మంజూరు అయింది. ప్రతిపాదనలు పంపించాలని మంత్రి తెలిపారు. అందుకు సంబందించిన వాటిని పంపడం జరిగింది. అవి ఆలస్యం అవుతున్నాయి. అక్కడే గురుకులం స్కూల్ బిల్డింగ్ ఖాళీగా ఉంది. ఆ భవనం కుడా చాలా బాగుంది నేటి సంవత్సరం నుండి స్కూల్ ప్రారంభం చేసి అడ్మిషన్స్ చేసేలా అవకాశం కల్పించాలని మంత్రి నారాలోకేష్ ను కోరారు.


# గాలేరు-నగరి ప్రాజెక్టు పూర్తి చేయండి



(1వ పేజీ తరువాయి)చెందాయని ఆయన తెలిపారు. పదవి కాంక్ష తప్ప ప్రాంతాల అభివృద్ధి కొరకు ఈ ప్రాంత రాజకీయం నేతలు నోరు మెదడుపడం లేదన్నారు ప్రాజెక్టులో పూర్తి చేయడంలో పాలకులు వైఫల్యం చెందారని ఆయన తెలిపారు. మండలంలో ఉన్న గుర్రం గుంపు స్టాక్ పాయింట్ ను పూర్తిచేస్తే ఈ ప్రాంతంలో అన్ని చెరువులకు సాగు, త్రాగునీటి సమస్య పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టు నిధుల కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన పోరాటాలకు శ్రీకారం చెబుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాలకృష్ణయ్య దస్తగిరి రెడ్డి రైతు సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి చిన్న సిద్దయ్య రహీం, అనిపి రెడ్డి తో పాటు స్థానిక రైతుల పాల్గొన్నారు.

# కడప నగరాన్ని అభివృద్ధి చేస్తాం

(1వ పేజీ తరువాయి)మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అట్టహాసంగా ఇంచార్జ్ మేయర్ గా ముంతాజ్ బేగం చేత మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోజ్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీ నగరం మేయర్ కే సురేష్ బాబు లు హాజరై ముంతాజ్ బేగం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం మాట్లాడుతూ కడప నగరాన్ని 15వ పంచవర్ష ప్రణాళిక నిధులతో పాటు కేంద్ర నుంచి వచ్చే నిధులతో రోడ్లు, మంచినీటికి సంబంధించిన పనులను మురుగు కాలువలను నిర్మించి అభివృద్ధి బాటలను వేస్తామని ముంతాజ్ బేగం తెలిపారు నాకు మేయర్ పదవి రావడానికి సహకరించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత ముంతాజ్ జమాల్ వలి, 41 వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ మురాద్ భాష, కార్పొరేటర్లు కుమార్, సుబ్బరాయుడు, బసవరాజు, మహిళా కార్యకర్తలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ముత్యపు పందిరి వాహనంపై కాళీయమర్దనుడిగా శ్రీ మలయప్ప

(1వ పేజీ తరువాయి)శ్రీకృష్ణుడు ముక్కుపై, మెడలో ముత్యాల ఆభరణాలు ధరించినట్టు పురాణాల్లో ఉంది. ఆదిశేషుని పడగలను ముత్యాల గొడుగా పూనిన స్వామివారిని దర్శించినా, స్తోత్రం చేసినా సకల శుభాలు కలుగుతాయని పురాణ ప్రశస్తి. చల్లని ముత్యాలకింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూర్చుతుంది. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమం కోసమే జగనన్న ఆరాటం

(1వ పేజీ తరువాయి) ఫిరోజ్ నూర్ ఏ అయిన్ వివాహ వేడుకలలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించా రు . ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఇంచార్జి వై. ఎస్. మనో హర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ బాషా సంఘ అధ్యక్షులు రసూల్, కొంగనపల్లి మురళీ కుమార్ ,రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు ఏర్వ వెంకటసుబ్బయ్య, సంపత్, ఇలాహి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల పురోగతి సాధనకై ప్రణాళిక సూచికలు అవసరం

చెన్నూరు (పబ్లిక్ టుడే) గ్రామాలలో సుస్థిరమైన అభివృద్ధిని సాధించి పురోగతి చెందాలంటే పంచాయితీ పురోగతి సూచిక ఎంతో అవసరమని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు అన్నారు. పంచాయతీ పురోగతి సూచిక (పిఏఐ) వర్షన్ 2.0 పరివర్తన వ్యాప్తిపై ఒక్కరోజు వర్క్ షాప్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో సభా భవనంలో గురువారంరోజు నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు,పలు శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ట్రైనర్ శివశంకర్ యాదవ్ మాట్లాడుతూ ఒక గ్రామం ఆర్థిక సామాజిక పర్యావరణపరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొమ్మిది సూచికలను ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని వివరించారు. ఇందులో గ్రామాలలో ఉపాధి-పేదరిక నిర్మూలన, ఆరోగ్యకరమైన గ్రామాలు, పిల్లల్లో స్నేహపూరక



వాతావరణం నెలకొల్పటం, నీరు సమృద్ధిగా ఉండటం , పచ్చదనం పరిశుభ్రత ,స్వయం సమృద్ధి (మౌలిక సదుపాయాలు), సుపరిపాలన, మహిళా భాగస్వామ్యం ,సామాజిక అభివృద్ధి అనే అంశాలపై దృష్టి సారించినప్పుడే ఆ గ్రామాలు పురోగతిని సాధిస్తాయని పేర్కొన్నారు. దేశంలో2, 54000 పంచాయితీలు ఉంటే అభివృద్ధి చెందిన గ్రామాలకు అవార్డులు ఇచ్చేందుకు ఈ సూచికలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ఐక్యరాజ్య సమితిలో 194 దేశాల సమావేశంలో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలుగా విభజించడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు దశలవారీగా అభివృద్ధి సాధనలో భాగంగా 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం 1991లోప్రతి ఏడాది ఏప్రిల్ 24వ తేదీని పంచాయతీరాజ్ దినోత్సవం గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2022 -23వ సంవత్సరంలో 455 అభివృద్ధి సూచికలను తయారుచేసి మౌలిక వసతులతో పాటు, పర్యావరణం కూడా ముఖ్యమని తెలియజేశారని వివరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఎండిఓ కిరణ్ మోహన్రావు, ఎంఈఓ గంగిరెడ్డి ,అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,సెక్రటరీలు, పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## నాయకుల చొరవతో చెన్నూరుకు శోభ

చెన్నూరు (పబ్లిక్ టుడే): గ్రామాల అభివృద్ధి కోసం పలు తెలుగుదేశం నాయకుల చొరవతో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుని సహకారంతో చెన్నూరుకు శోభ నెలకొంటుంది. ముఖ్యంగా టిడిపి మండల కన్వీనర్ కల్లూరు జయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చెన్నూరు-కొండపేట వంతెన పై విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం శుక్రవారం వంతెనను పరిశీలించడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా వంతెన పై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని చెన్నూరు కొండపేట గ్రామాల ప్రజలు కోరడం జరిగింది. ఈ విషయాన్ని మండల కన్వీనర్ ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వారి ఇరువురు స్పందించి విద్యుత్ దీపాలు వేయించాలని చెప్పడం జరిగింది. దీంతో కన్వీనర్ తో పాటు రెండు గ్రామాల సర్పంచులు ఎస్. వెంకటసుబ్బయ్య,తుంగ చంద్ర యాదవ్, కార్యదర్శి రామసుబ్బారెడ్డిలతో కలిసి వంతెనను పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా కన్వీనర్ కే విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వీలైనంత తొందరలో స్తంభాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.వంతెన పై స్తంభాలు ఎక్కడ ఎలా ఏర్పాటు చేయాలని పరిశీలన చేయడం జరిగిందని ఆయన తెలిపారు.గ్రామాల అభివృద్ధి తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండపేట మాజీ సర్పంచ్ మన్నే మోహన్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కదిలిన దేవాదాయ శాఖ యంత్రాంగం


### సుండుపల్లెమ్మ మాన్యాన్ని పరిశీలించిన దేవాదాయ శాఖ అధికారులు



పబ్లిక్ టుడే టి సుండుపల్లె సెప్టెంబర్ 26. గుడి శిధిలం మాన్యం స్వాహా అన్న శీర్షికన పబ్లిక్ టుడే దినపత్రికలో ప్రచురింపబడిన వార్తకు అన్నమయ్య జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించారు. అన్నమయ్య జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సుండుపల్లె మండలం దేవాదాయ శాఖ అధికారి రమణారెడ్డి తమ శాఖ సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి సుండుపల్లెమ్మ మాన్యమైన 21 27 సర్వేనెంబర్ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 ఏ1 సి చట్టం ప్రకారం దేవాదాయశాఖ భూమిగా నమోదు కాబడి ఉన్న భూమిని కబ్జా చేసుకుంటే చట్ట ప్రకారం శిక్షార్హులని అటువంటి భూమిని స్వాధీన పరుచుకోవడానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఆక్రమణదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఒకవేళ పాస్ పుస్తకాలు పొంది ఉన్న అటువంటి వారిపై దేవాదాయశాఖ ట్రిబ్యునల్ లో కేసు నమోదు చేస్తామని సుండుపల్లెమ్మ అమ్మవారి మాన్యాన్ని రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలని తప్పకుండా తీసుకుంటామని ఆయన తెలిపారు. శిధిలమైపోయిన అమ్మవారి గుడిని కూడా పునరుద్ధరణ కోసం తీసుకోవాల్సిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని వారు తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట వీఆర్వో బసయ్య, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఉర్దూ ఫలితాలలో జిల్లాలో ఐదవ ర్యాంక్

పోరుమామిళ్ల (పబ్లిక్ టుడే) : రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో పోరుమామిళ్ల లోని బెస్తవీధి చెందిన షేక్ వలి (స్టీల్) కుమార్తె షేక్ బిబి ఫాతిమా డీఎస్సీ డీజీటీ ఉర్దూ మీడియం ఫలితాలలో జిల్లాలో ఐదో ర్యాంకుతో ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. సెప్టెంబర్ 25 న అమరావతిలో జరిగిన అపాయింట్మెంట్ ఆర్డర్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అపాయింట్మెంట్ లెటర్ అందుకున్నందుకు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. విజన్ కోచింగ్ సెంటర్ పాపయ్య సారుకి ప్రత్యేక ధన్యవాదాలు కుటుంబ సభ్యులు తెలిపారు. అతి చిన్న వయసులో ఉద్యోగం సాధించినందుకు కుటుంబ సభ్యులు ఆనందంతో భావోద్వానికి లోనయ్యారు.




# సింహాద్రిపురం మండలంలో మొక్కల నాటే కార్యక్రమం



పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే) సింహాద్రిపురం మండల సచివాలయంలో కడప జిల్లా ఉపాధి హామీ పీడీ ఆదిశేషా రెడ్డి గారు, ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ అధికారుల సమక్షంలో మొక్కల నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి గారు, సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు. మారెడ్డి జోగి రెడ్డి గారు మాట్లాడుతూ,"ప్రతి ఇల్లు ఒక మొక్క నాటితే ఆ గ్రామం పచ్చదనంతో నిండిపోతుంది. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. పచ్చదనం పెరగడం వలన వాతావరణ మార్పులు తగ్గి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం లభిస్తుంది. ఈ రోజు మనం నాటిన మొక్క రేపటి తరాలకు జీవనాధారం అవుతుంది" అని పేర్కొన్నారు. పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ"ఇలాంటి పర్యావరణ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనడం అవసరం. ఒక మొక్క నాటడం అంటే ఒక జీవిని కాపాడినట్లే. ఈ ప్రయత్నం వల్ల గ్రామాలు, మండలాలు పచ్చదనంతో కళకళలాడతాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఈ రకమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి విషయం" అని అన్నారు. %ాణ% ఆదిశేషా రెడ్డి గారు (ఉపాధి హామీ పీడీ) మాట్లాడుతూ,ఉపాధి హామీ పథకం కేవలం పనికి మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు, గ్రామాల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతోంది. అధికారులు, సిబ్బంది మాత్రమే కాకుండా ప్రతి గ్రామస్తుడు ఈ ప్రయత్నంలో భాగస్వామ్యం కావాలి" అని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ధనలక్ష్మి, వనవిహారిని అలంకారంలో అమ్మవార్ల దర్శనం



పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే): పులివెందుల వెలసిన గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ బాబు, చంద్రశేఖర్ స్వామి ల ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి దంపతులు, టిడిపి నాయకులు టైలర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్రప్రసాద్, ఈవో కెవి రమణ, ఆధ్వర్యంలో పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించారు .శ్రీ వాసవి అమ్మవారి ఆలయంలో.. పట్టణంలోని శ్రీ వాసవి అమ్మవారి శాలలో వెలిసిన శ్రీ వాసవి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారూ వనవిహారిని అలంకారంలో భక్తులకు దర్శనించారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లు చేశారు . ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## మృతదేహాలకు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి ఘన నివాళి

అట్లూరు (పబ్లిక్ టుడే) సెప్టెంబర్ 26: మండలంలోని అట్లూరు గ్రామానికి చెందిన మాజీ మండల అధ్యక్షుడు బోవిల రామకృష్ణారెడ్డి తల్లి బోవిల్ల నాగసుబ్బమ్మ,(103), అలాగే కొండూరు గ్రామంలోని బీసీ కాలనీ చెందిన సుబ్బయ్య ( 65), మరియు కొండూరు గ్రామపంచాయతీ లోని మహమ్మద్ బాయపల్లి గ్రామానికి చెందిన చొప్పన గురయ్య (75) లు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ వార్త తెలుసుకున్న అట్లూరు మండల మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి ఆయా మృతదేహాలను సందర్శించి ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాలకొండు.రాజ రెడ్డి, బుర్రి రాజా యాదవ్, బత్తల వెంకటసుబ్బయ్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్‌కు ఘన స్వాగతం

పీలేరు, సెప్టెంబర్ 26, పబ్లిక్ టుడే: యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నియమితులైన నాగ మధు యాదవ్ మొదటిసారి పీలేరు విచ్చేయగా, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి యువజన సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగ మధు యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి వెలుగులు నిండిన రోజులు రాబోతున్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసే నేతలకు తగిన గుర్తింపు లభిస్తుందని, తన నియామకం దానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే, యువతే దేశ భవిష్యత్తని, వారిని సక్రమ దిశలో నడిపించడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని స్పష్టం చేశారు. విద్యార్థి యువజన ఉద్యమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం, విద్యా%-%వైద్య రంగాల సంస్కరణలు, రైతుల సంక్షేమం, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి యూసఫ్, ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, నాయకులు నాగ సాయి, రెడ్డికుమార్, భారత్, రెడ్డి, ముబారక్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాలు

కె. వి. పల్లి, సెప్టెంబర్ 26, పబ్లిక్ టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం క్రమంగా ప్రతి గ్రామంలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా కె.వి. పల్లి మండలంలోని గోరంట్ల పల్లి గ్రామం అంబువారిపల్లిలో 68 పశువులకు ఉచిత టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు.

పశువైద్యాధికారి డాక్టర్ సాదిక్ మాట్లాడుతూ %–% "గాలికుంటు వ్యాధి పశువుల ప్రాణాలకు ముప్పు కలిగించగలదు. ఒకసారి వ్యాధి సోకితే చికిత్స కష్టతరమవుతుంది. అందుకే నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలి. ముఖ్యంగా టీకాలు వేసిన తర్వాత పాల దిగుబడిపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదు. కాబట్టి రైతులు ఎటువంటి భయం లేకుండా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి" అని వివరించారు.

"సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు నెలరోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రతి గ్రామంలో పశువులకు టీకాలు వేయడం ద్వారా గాలికుంటు వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చు. పశు




వులు ఆరోగ్యంగా ఉంటేనే రైతుల ఆదాయం పెరుగుతుంది" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేబీవో శంకర, గోపాల్ మిత్ర రమణ తదితరులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ %–% "ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సదుపాయాన్ని రైతులు తప్పక వినియోగించుకోవాలి. ఒక పశువుకు వ్యాధి సోకితే అది మరికొన్ని పశువులకు వేగంగా వ్యాపించే ప్రమాదం ఉంది. దీని వలన రైతులకు భారీ ఆర్థిక నష్టం సంభవించే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రతి రైతు జాగ్రత్తగా తన పశువులకు టీకాలు వేయించుకోవాలి" అని పిలుపునిచ్చారు. స్థానిక రైతులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ %–% "ఉచితంగా టీకాలు వేయడం వలన మాకు ఆర్థికంగా పెద్ద ఉపశమనం కలుగుతోంది. మా పశువులు ఆరోగ్యంగా ఉంటే పాల దిగుబడిలో కూడా ఎటువంటి ఇబ్బందులు ఉండవు. ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను తరచూ చేపట్టాలి. ప్రతి సంవత్సరం మా గ్రామంలో టీకాలు వేయడం కొనసాగిస్తే గాలికుంటు వంటి వ్యాధులు పూర్తిగా తగ్గిపోతాయి" అని తెలిపారు. గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై అధికారులకు సహకరించారు. పశువైద్య సిబ్బంది ఒక్కో ఇంటికి వెళ్లి రైతులకు అవగాహన కల్పించడం, పశువులను సమయానికి టీకాలు వేయడం వల్ల కార్యక్రమం విజయవంతంగా సాగిందని అధికారులు తెలిపారు. మొత్తం మీద కె.వి పల్లి మండలంలోని ప్రతి గ్రామంలో గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుండగా, గోరంట్ల పల్లి గ్రామం అంబువారిపల్లిలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పాహిమాం శ్రీ పార్వతీ మాత నమోస్తుతే వన విహారిణి దేవి

### శ్రీ లలితా దేవి అలంకారంలో శ్రీ చౌడేశ్వరి మాత, శ్రీ పార్వతి దేవి అలంకారంలో వాసవి మాత

చెన్నూరు (పబ్లిక్ టుడే): దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు శ్రీ లలితా దేవి అలంకారంలో శ్రీ చౌడేశ్వరి మాత, శ్రీ పార్వతి దేవి అలంకారంలో శ్రీ కన్యక పరమేశ్వరి దేవి ఎంతో వైభవోపేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. శుద్ధ చవితి శుక్రవారం ఉదయం నుంచి 9 గంటల వరకు శ్రీ గణపతి పూజ, అభిషేకములు, అమ్మవారికి పూజా కుంకుమార్చన ఎంతో ఘనంగా నిర్వహించారు. చింతకుంట సుబ్బరామిరెడ్డి ,ధర్మపత్ని కాంతమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వారి ఇళ్ల నుంచి మేళ తాళాలతో పూలు, పండ్లు, బోనాలతో, కలశ పూజలతో కలిగి ఊరేగింపుగా వారి యొక్క మొక్కుబడులను తీర్చుకున్నారు. ముఖ్యంగా భక్తులుఎంతో నమ్మకంతో నమ్ముకున్న తల్లి వారి కోరికలను తీరుస్తుంది అనే వారి వారి సౌకర్యం నిమిత్తం ఆయా అలంకార దాతలుగా నిలిచి వారి సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ పార్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తోట ఉత్సవంలో భాగంగా వన విహారిణిదేవి అలంకారంలో పాహిమాం శ్రీ పార్వతి మాత, నమోస్తుతే వన విహారిణి దేవి అంటూ భక్తులు ఎంతో ఆనందోత్సాహాలతో తమ కోరికలు తీర్చమని పార్వతి దేవికి పూజలు చేశారు. ఈ రెండు ఆలయాల్లో దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి అమ్మవారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. రెండు ఆలయాల వద్ద భక్తులకు అమ్మవారి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. శుక్రవారం కావడంతో మహిళా భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా అమ్మవారి దర్శనం జరిగేందుకు వీలుగా స్థానిక సీఐ ఎం. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులను ఏర్పాటు చేశారు.







## కె.వి పల్లిలో పోషకాహార మాసోత్సవం

కె.వి పల్లి, సెప్టెంబర్ 26, పబ్లిక్ టుడే: కె.వి పల్లి మండలం హై స్కూల్‌లో పోషకాహార మాసోత్సవాలలో భాగంగా సెక్టార్ లెవెల్ పోషణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాజమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ నిత్యజీవితంలో మిల్లెట్స్ వినియోగం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, శారీరక దృఢత్వానికి పోషకాహారం ఎంతో అవసరమని వివరించారు. కుటుంబాల్లో మహిళలతో పాటు పురుషులు కూడా పోషణ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ సందర్భంగా మిల్లెట్స్‌తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించి, వాటి ఉపయోగాలు, పోషక విలువల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా అందరితో పోషకాహార ప్రతిజ్ఞ చేయించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సిడిపిఓ రాజమ్మ పిలుపునిచ్చారు.

## డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ తరపున

# శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో సేవా కార్యక్రమాలు




పులివెందుల (పబ్లిక్ టుడే ) డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ తరపున పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ , ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్ పేర్కొన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు రామిశెట్టి శివశంకర్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆలయ ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారం ఇతర కార్యక్రమాలు తొలగించే కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. అలాగే పిచ్చి మొక్కలు, గడ్డి మొక్కలు నివారణకు తమ ఫౌండేషన్ నిధులు ఖర్చు చేసి మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో గతంలో కూడా ఎన్నోసార్లు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టినట్టు వెల్లడించారు. పరిసరాలు పరి శుభ్రత పట్ల తమ ఫౌండేషన్ తరపున పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. శుక్రవారం ఆలయ ప్రాంగణం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు ,గడ్డి మొక్కలు వీటిని తొలగించేందుకు తాను తయారు చేసిన సూర్య మిత్ర సేంద్రియ మందును పిచికారి చేయించడం జరిగిందన్నారు . ఈ మందు గోమూత్ర ఆదారితంగా తయారు చేయడం జరిగిందని , ఇది చీడపీడల నివారణకు అలాగే అన్ని రకాల వ్యాధుల నివారణకు ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

.రైతులకు సూర్యమిత్ర మందులు ఉచితంగా పంపిణీ. పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో చిన్న రంగాపురం రైతులు పలువురికి తాను తయారుచేసిన గోమూత్ర ఆధారిత సూర్యమిత్ర మందును రైతులకు ఉచితంగా ఇండిపెండెంట్ సైంటిస్ట్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్ అందజేశారు .ఈ మందు వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మొక్కలు ఎదుగుదలకు అలాగే చీడపీడల నివారణకు ఇది ఎంతగానో పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కెవి రమణ, ఆలయ ప్రధాన అర్చకులు సోమే పల్లి కృష్ణ రాజేష్ శర్మ, డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆఫీస్ ఇంచార్జ్ ప్రణీత్, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు రాయల్, ఆలమూరు రమేష్, విజయ్ పాల్గొన్నారు.



# మామిడికి క్రాప్ ఇన్సూరెన్స్ కట్టిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

రాయచోటి (పబ్లిక్ టుడే): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నమయ్య జిల్లాలో మామిడి పంట ఎక్కువగా సాగులో ఉందని గత నాలుగేళ్ళ గా పంట దిగుబడి, గిట్టుబాటు ధర లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నమయ్య జిల్లా డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్,ఏపి కిసాన్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్ లో ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలను కలిసి వినతిపత్రం అందచేశారు. మామిడి పంట దెబ్బతిని సుమారు నాలుగు నెలలు గడుస్తున్న క్రాప్ ఇన్సూరెన్స్ వస్తుందనే నమ్మకం లేదని తెలిపారు. జిల్లాలో అధికంగా టమోటా, బొప్పాయి సాగులో ఉందని సరైన ధరలు లేక దళారుల చేతిలో నిత్యం రైతులు మోసపోతూనే ఉన్నారన్నారు. జిల్లాలో ప్రతి నియోజక వర్గానికి ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం వద్ద చేపట్టిన కూటమి పగ -రైతన్న దగా నిరసనలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకర్, రాష్ట్ర వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డి,కాంగ్రెస్ నాయకులు చెన్నకృష్ణ, నరేష్, గిరి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గతం గుర్తుతెచ్చుకో బాలకృష్ణ

## కమలాపురం వైసిపి యూత్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి

చింతకొమ్మదిన్నె : పబ్లిక్ టుడే,అసెంబ్లీ సమావేశాల్లో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు కమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ కి మతిస్థిమితం సరిగా లేక తిక్క తిక్కగా మాట్లాడుతూ ఎప్పుడు ఏం చేస్తాడో తెలియదు,ఏం మాట్లాడాల్లో తెలియదు సొంత జ్యోతిష్యుడు,సినీ నిర్మాత పైన కాల్పులు జరిపి,నా మానసిక పరిస్థితి సరిగా లేదని హాస్పిటల్ లో పడుకుని మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకుంది నువ్వా కాదా అని విమర్శించారు.కాల్పులు జరిగినప్పుడు 30 సంవత్సరాల అనుభవం అని చెప్పుకుంటున్నా మీ బావ చంద్రబాబు నాయుడు ఏమి చేయలేకుంటే అప్పటి సీఎం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్న నందమూరి తారక రామారావు కుమారుడిగా బాలకృష్ణ కి సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు,కానీ ఇప్పుడు ఈ బాలకృష్ణ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని సైకో అని మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు,నీ అభిమానులు నిన్ను కలవడానికి వస్తే చెంప చెల్లు మనిపించాడని,ఇంకో అభిమాని వస్తే అతని మొబైల్ తీసుకొని విసిరి కొడతాడు అప్పటికి సైకో ఎవరన్నారు. ప్రేమతో అభిమానించి అందరిని ఆదరించి దగ్గరికి తీసుకునే జగన్మోహన్ రెడ్డి ని సైకో అనడం పద్ధతి కాదని పేర్కొన్నారు.



# వ్యాధుల నియంత్రణ ముందస్తు పరీక్షలతోనే సాధ్యం

పీలేరు, సెప్టెంబర్ 26, పబ్లిక్ టుడే : క్రమం తప్పని ఆరోగ్యపరీక్షలు, మేలైన జీవనశైలి, చెడు అలవాట్లను విడిచిపెట్టడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో పెట్టవచ్చని కె.వి.పల్లి మండల ప్రధాన వైద్యాధికారి డా. శ్రీగిరీష తెలిపారు. శుక్రవారం గూడరేవుపల్లిలో జరిగిన స్వస్త్ నారి%-%సశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయని, అయితే ముందస్తు పరీక్షలు, ఆరోగ్యకర ఆహారం, ప్రతిరోజూ



వ్యాయామం, ధూమపానం మానడం వంటి అలవాట్లతో ఈ వ్యాధులను నివారించవచ్చని హితవు పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. శరీరంలో కొత్త అనారోగ్యకర మార్పులు గమనించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి పగ - రైతన్న దగ ర్యాలీలో ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 27 పబ్లిక్ టుడే : కూటమి పగ – రైతన్న దగా పేరుతో రైతన్నలకు అండగా విజయవాడ నందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల చేపట్టిన నిరసన ర్యాలీ యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఆరుగాలం పంట పండించిన రైతులకు మద్దతు ధరలు లేక దళారుల గిట్టుబాటు ధరలు లేక పండించిన పంటలను రోడ్లపైనే వదిలేస్తున్నారని, రైతన్నల ఆక్రందన కూటమి ప్రభుత్వానికి పట్టలేదా అని ప్రశ్నిస్తూ? కన్నీళ్ళతో ఉల్లి, వరి సాగు రైతన్నలకు ఉరితాడే మిగిల్చిందని, కూటమి ప్రభుత్వంలో రైతన్నలు సుభిక్షంగా లేరని కన్నీటి సేద్యం చేస్తున్నారని, రైతుల పక్షపాతినని చెప్పుకుంటున్న ప్రభుత్వం యూరియా, ఫాస్ఫేట్ ఇతర ఎరువుల కొరతను రాష్ట్రంలో తీర్చాలని, ఈ నేపథ్యంలో రైతన్నల పక్షాన ఉద్యమ కార్యాచరణ



చేపట్టిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు, శ్రేణులతో కలిసి శుక్రవారం ఆంధ్ర రత్న భవన్ వద్ద నుండి రైతన్నల ఆవేదన కూటమి ప్రభుత్వానికి తెలిసేలా ప్లకార్డులు చేతబట్టి రైతన్నల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం ఇవ్వటానికి బయలుదేరగా మార్గమధ్యంలో పోలీసులు నిరసన ర్యాలీని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతన్నకు అండగా నినాదాలు చేశారు. రైతన్నలకు ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించాలని, దళారుల నుండి గిట్టుబాటు ధర లభించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇర్ఫాన్ భాషా పాల్గొన్నారు.



### మాజీ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

# తల్లి మృతి బాధాకరం

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సంతాపం

అట్లూరు (పబ్లిక్ టుడే)సెప్టెంబర్ 26: అట్లూరు మండలంలోని అట్లూరు గ్రామానికి చెందిన మాజీ మండలాధ్యక్షుడు బోవిల్ల రామకృష్ణారెడ్డి, కీర్తిశేషులు బోవిల్ల రాజగోపాల్ రెడ్డి, బోవిల్ల.భాస్కర్ రెడ్డి ల తల్లి నాగసుబ్బమ్మ (103) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం ఉదయం అట్లూరు గ్రామంలోని వారి స్వగృహం లో నాగ సుబ్బమ్మ మృతదేహంపై పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అక్కడ ఉన్న వారందరినీ పేరు పేరునా పలకరించారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## తొండూరులో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే): తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము ను తొండూరు వైద్యాధికారి డాక్టర్: ఆరిపుల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్: నాగరాజు ఆకస్మాతుగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము తనిఖీ చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖజా మొద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్: నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహనా కల్పించి, దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బొదకాలు, మెదడువాపు వ్యాది వ్యాధులు వస్తాయి కావున ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని అలాగే ఈ కార్యక్రమములో కంటి పరీక్షలు, గర్భవతులకు,,దంత పరీక్షలు,చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించారు అని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్: నాగరాజు అన్నారు ఈ కార్యక్రమములో ఎపిడెమియాలజిస్ట్ ఖజా మొద్దీన్. డాక్టర్:రెస్మా,డాక్టర్: సౌజన్య చర్మ వ్యాది నిపుణులు, డాక్టర్:అనన్య గైనకాలజిస్ట్, డాక్టర్:జాసిత జనరల్ మెడిసిన్, సబ్–యూనిట్ అధికారి సిద్దయ్య, సూపర్ వైజర్ రాఘవ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం















